ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 174 శుక్రవారం 27-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## రేపు రాష్ట్ర పర్యటనకు రానున్న అమిత్ షా



**హైదరాబాద్, జూన్ 27:**
కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం రాష్ట్ర పర్యటనకు రానున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 1.45 గంటలకు నిజామాబాద్ చేరుకుంటారు. అక్కడ జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. దివంగత నేత డి.శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం, పాలిటెక్నిక్ కాలేజ్ మైదానంలో ఏర్పాటు చేసే బహిరంగ సభలో పాల్గొంటారు. తిరిగి హైదరాబాద్ చేరుకుని ఢిల్లీ వెళతారు.

## పథకాల పేరు మార్పు సిగ్గుచేటు: బండి సంజయ్



**హైదరాబాద్, జూన్ 27:**
హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేర్లను మారుస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. 'అన్నపూర్ణ' పేరిట అందిస్తున్న రూ.5భోజనం పథకానికి ఇందిరాగాంధీ పేరు పెట్టడం సిగ్గుచేటని 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. మార్పు తీసుకొస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఆయా కార్యక్రమాల పేర్లలో మాత్రమే మార్పు తీసుకువచ్చిం దని విమర్శించారు. కాగా, యూరియా బస్తాకు రూ.25చొప్పున రవాణా ఖర్చును రైతులపై వేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని బీజేపీ అధికార ప్రతినిధి రాణిరుద్రమ డిమాండ్ చేశారు.

# ఏడాదిన్నర కాలంలో లక్ష కోట్లు ఖర్చుపెట్టాం

- సంక్షేమంలో రాజీ లేదు: మంత్రులు
- హుస్నాబాద్‌కు పొన్నం, తుమ్మల, కోమటిరెడ్డి, దామోదర..
- నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పరిశీలన

**సిద్దిపేట, జూన్ 27: గత ప్రభుత్వ విధ్వంసాలతో ఏడాదిన్నరగా ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా.. సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా పని చేస్తున్నామని మంత్రులు అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశామని వారు పునరుద్ఘాటించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర రావు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. నర్మెటలో 300 కోట్లతో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీని ఆగస్టులో సీఎం చేతుల మీదుగా ప్రారంభింపజేస్తామని ప్రకటించారు. మరో మంత్రి దామోదర మాట్లాడుతూ 'సీసాలు, పైసల కోసం ఓట్లు అమ్ముకోవద్దని, మంచి నాయకుడిని ఎన్నుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని' తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణ కోసం సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీనే త్యాగం చేశారని, అందుకే ఆంధ్రప్రదేశ్‌లో కనీసం వార్డుమెంబర్ కూడా లేడని అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ తనను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచడానికి కృషి చేస్తున్నానని తెలిపారు.**



**సిద్ధిపేట, జూన్ 27:** గత ప్రభుత్వ విధ్వంసాలతో ఏడాదిన్నరగా ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా.. సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా పని చేస్తున్నామని మంత్రులు అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశామని వారు పునరుద్ఘాటించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర రావు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. నర్మెటలో 300 కోట్లతో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీని ఆగస్టులో సీఎం చేతుల మీదుగా ప్రారంభింపజేస్తామని ప్రకటించారు. మరో మంత్రి దామోదర మాట్లాడుతూ 'సీసాలు, పైసల కోసం ఓట్లు అమ్ముకోవద్దని, మంచి నాయకుడిని ఎన్నుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని' తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణ కోసం సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీనే త్యాగం చేశారని, అందుకే ఆంధ్రప్రదేశ్‌లో కనీసం వార్డుమెంబర్ కూడా లేదని అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ తనను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఆనాడు నక్సలైట్లకు ఆ తర్వాత కమ్యూనిస్టులకు కేంద్రంగా ఉన్న జిల్లా ఇప్పుడు కాంగ్రెసకు కేరాఫ్ అడ్రసగా మారిందని అన్నారు. మంత్రి పొన్నంతో ఇతర మంత్రులు జరిపిన సరదా సంభాషణతో సభలో నవ్వులు విరబూశాయి. తన నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయాలని పొన్నం మిగతా మంత్రులను పదేపదే చేతులెత్తి దండం పెడుతూ అడిగారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి జోక్యం చేసుకుని తెలంగాణ ఉద్యమ సమయంలో సీఎంగా ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డి హెలికాప్టర్‌నే పేల్చివేస్తానని పొన్నం ప్రభాకర్ వార్నింగ్ ఇచ్చాడని గుర్తు చేశారు. 'నువ్వేదడిగితే అది ఇవ్వడానికి అందరం సిద్ధంగానే ఉన్నామని, నిధుల కోసం అడగడం కాదు.. ఆర్డర్ వేయాలని' నవ్వుతూ చెప్పారు. మంత్రుల పర్యటనలో భాగంగా మాతా, శిశు ఆరోగ్య కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట కలెక్టర్ హైమవతి మంత్రాలు చదివి ఆకట్టుకున్నారు. ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాలని కలెక్టర్‌కు సూచించగా, ఆమె మంత్రాలు చదువుతూ రిబ్బన్ కట్ చేశారు. దీంతో మంత్రాలు బాగా చదివారంటూ మంత్రులు కలెక్టర్‌కు కితాబునిచ్చారు.

దక్షిణ భారత రైతులంటే కేంద్ర ప్రభుత్వానికి మొదటి నుంచి చిన్న చూపేనని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కేంద్రం రూ.లక్ష కోట్లు పెట్టి ఆయిల్‌పామ్ దిగుమతి చేసుకునే బదులు తెలంగాణ రైతులకు సహకరిస్తే ఆ లక్ష కోట్ల మారక ద్రవ్యాన్ని నిలుపుకోవచ్చని చెప్పారు. ఆయిల్‌పామ్ పంటకు కనీసం రూ.25 వేల మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో నిర్మిస్తున్న ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను మంత్రులతో కలిసి పరిశీలించారు. అనంతరం తుమ్మల మాట్లాడుతూ.. ఉత్తర భారతదేశంలో ఆయిల్‌పామ్ సాగు లేదని, తెలంగాణలోనే ఎక్కువ ఉత్పత్తవుతుందని చెప్పారు. ఆయిల్‌పామ్‌పై దిగుమతి సుంకాన్ని తొలుత 27 శాతం పెంచిన కేంద్రం ఆ తర్వాత దానిని 10 శాతానికి తగ్గించడం వల్ల రైతులు బాధపడుతున్నారని తెలిపారు. కేంద్రం పునరాలోచించి ఈ విషయంలో రైతులకు లాభం జరిగేలా చూడాలన్నారు.

# మంజీరా బ్యారేజీకి పగుళ్లు లేవు

- ముప్పు లేదు.. సేఫ్ జోన్‌లోనే ప్రాజెక్టు - ఆఫ్రాన్ కొట్టుకుపోవడం నిజమే
- రిపేర్లకు రూ.3.50 కోట్లు కేటాయించాం
- జూరాల గేట్ల రోప్‌లకు మరమ్మతులు చేయిస్తున్నాం: రాహుల్ బొజ్జా

**సంగారెడ్డి రూరల్, జూన్ 27:**
హైదరాబాద్ జంట నగరాలతో పాటు పరిసర గ్రామాలకు తాగునీటిని అందించే మంజీరా బ్యారేజీకి ఎలాంటి ముప్పు లేదని నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రాహుల్ బొజ్జా స్పష్టం చేశారు. మంజీరా బ్యారేజీకి ఎలాంటి పగుళ్లు లేవని, ప్రాజెక్టు సేఫ్ జోన్‌లో ఉందని తెలిపారు. సంగారెడ్డి మండలం కల్పగూర్ సమీపంలోని మంజీరా బ్యారేజీని శుక్రవారం ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. జంట నగరాలకు తాగునీరందించే మంజీరా డ్యామ్‌కు ఎలాంటి ముప్పు లేదని చెప్పారు. అక్కడక్కడ చిన్నచిన్న మొక్కలు మొలిచాయని వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఏటా చేసే తనిఖీల్లో భాగంగానే రాష్ట్ర ఆనకట్టల భద్రత సంస్థ(ఎస్డీఎసఓ) మంజీరా డ్యామ్‌ను పరిశీలించిందని చెప్పారు. మంజీరా బ్యారేజీకి పగుళ్లు వచ్చాయనేది అవాస్తవమని పేర్కొన్నారు. ఆఫ్రాన్ కొట్టుకుపోయిన మాట వాస్తవమేనని, దానికి మరమ్మతులు చేయిస్తామని, ఇందుకోసం రూ.3.5 కోట్లు కేటాయించామని తెలిపారు. మంజీరా బ్యారేజీ పనుల కోసం ఇరిగేషన్ అధికారులతో కలిసి అధ్యయనం చేస్తున్నామన్నారు. ఇక, జూరాల ప్రాజెక్టు గేట్ల రోప్‌లు



విఫలమయ్యాయని, అక్కడ మరమ్మతులు చేస్తున్నారని పేర్కొన్నారు. మంజీరా కట్ట మరమ్మతులను వెంటనే చేయిస్తామని, సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు ప్రస్తుతం ప్రాధాన్యంలో లేదని తెలిపారు. ఈ పర్యటనలో రాహుల్ బొజ్జ వెంట అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ జయరామ్ నాయక్, నీటిపారుదల శాఖ అధికారులు ఉన్నారు.

## ముగ్గురు పిల్లల్ని కనండి: మస్క్



**న్యూఢిల్లీ, జూన్ 27:** జననాల రేటు తగ్గుదల మానవజాతికే ముప్పు అని ఎలాన్ మస్క్ హెచ్చరించారు. ఒకే సంతానంతో సరిపెట్టుకునే వారు లేదా అస్సలు పిల్లలు వద్దనుకునేవారితో వచ్చే లోటును భర్తీని చేయడానికి పిల్లల్ని కనగలిగేవారు ముగ్గురు పిల్లల్ని కనాలని, లేదంటే జనాభా పతనమవుతుంది అని ఆయన చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేస్తూ పారిశ్రామికవేత్త మారియో నాఫాల్ షేర్ చేసిన పోస్టును కూడా దానికి జత చేశారు. ఫార్ఛ్యూన్ నివేదికలోని వివరాలతో నాఫాల్ ఆ పోస్టు చేశారు. సుస్థిర జనాభా స్థాయిని కొనసాగించడానికి ప్రతి మహిళ సగటున 2.7 మంది పిల్లలకు జన్మనివ్వాలని ఆ నివేదిక స్పష్టం చేసింది. ప్రస్తుతం అమెరికాలో ఆ సగటు 1.66గా ఉందని, చాలాధనిక దేశాల్లో పరిస్థితి ఇంతకన్నా ఘోరంగా ఉందని తెలిపింది.

# "విద్యావ్యవస్థ గాడి తపడం"

## వలన ఈ అమానవీయ అవాంఛిత పోకడలు..

- సమాజాన్ని గాడిలో పెట్టడం తిరిగి విద్యావ్యవస్థకే సాధ్యం అవుతుంది
- సంకభద్రనారాయణ నమ్మిన ఉపాధ్యాయ వృత్తి,
సంఘం కోసం అంకితబావం, సేవా దృక్పథం కలిగిన ఉపాధ్యాయులు
- నిత్యం పరోపకార గుణానికి ప్రతీక సంకభద్రినారాయణ సార్..
- ఎమ్మెల్సీ పింగిళి, తక్కెళ్లపెల్లి, ప్రభుత్వవిప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్



"విద్యావ్యవస్థ గాడి తప్పడం వలన సమాజంలో అమానవీయ అవాంచిత, వికృత అశ్లీల పోకడలు ఏర్పడ్డాయి, ఫలితంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు చిన్న పెద్ద అనే తేడా లేని ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి,తిరిగి ఈ తిరోగమన వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టే బాధ్యతను ఉపాధ్యాయులు భుజాలపైకి ఎత్తుకోవాలి, విద్యావ్యవస్థలో మౌలికమైన మార్పులకు ఉపాధ్యాయులే అంకితభావంతో పనిచేసి, మార్పుకు నాంది పలకాలి" అని ఎమ్మెల్సీ లు పింగిలి, తక్కెళ్ళపెల్లి, ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ లు అన్నారు .."

మిగతా 5లో...

# సుజాతనగర్ మండలంలో అభివృద్ధి పనుల మహోత్సవం

**రూ.1.30 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభించిన కూనంనేని**

**రూ.1.87 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం**

**మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నాం : ఎమ్మెల్యే కూనంనేని**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం జూన్ 27**

సుజాతనగర్ మండల పరిధిలో అభివృద్ధి పనుల మహోత్సవం హోట్టహాసంగా జరిగింది. స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం ఎనిమిది పంచాయతీల పరిధిలో పూర్తయిన 18 అభివృద్ధి పనులను ప్రారంభించారు, మరో 14 అభివృద్ధి పనులకు ఒక్కరోజే శంకుస్థాపన చేశారు. సర్వారం, కోయగూడెం, బేతంపూడి, జామ్లా తండా, పాత అంజనాపురం, కొత్త అంజనాపురం, నర్సింహా సాగర్, సింగభూపాలెం పంచాయతీల పరిధిలో పరిధిలో రూ.1.30 కోట్లతో పూర్తయిన రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులను ప్రారంభించారు, మరో రూ.1.87కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోచ్చవ సభల్లో కూనంనేని మాట్లా డారు. గ్రామీణ ప్రాంతాల్లో సుదీంకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో వాటి పరిస్కారంకోసం కృషి చేస్తున్నామని, ఇప్పటికే 70 శాతం మేర గ్రామీణ ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు పూర్తిచేశామని తెలిపారు. ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక అవసరాలైన త్రాగునీరు, విద్యుత్, వైద్య సౌకర్యం వంటి వాటికి ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. మండ లంలో త్రాగునీటి సమస్య పరిస్కారంకోసం మూడు ప్రాంతాల్లో రూ.1.38కోట్లతో నిర్మించనున్న సంపు, పంపు హౌస్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశామని, మరో రూ.30 లక్షలతో పైపు లైన్ల నిర్మాణం, పునర్నిర్మాణం చేపడుతు న్నామన్నారు. ప్రజల సౌకర్యార్ధం ప్రతి పంచాయతీకి పక్కా భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, వైద్యశాలలను బలోపేతం చేసేందుకు అత్యధిక నిధులు కేటాయిస్తున్న చెప్పారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మితమ వుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, పిఎసిఎస్ చైర్మన్ మండే హనుమంతరావు, తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో బి భారతి, సీఐ రాయల వెంకటేశ్వర్లు, ఏవో నర్మదా, ఎలక్ట్రికల్ ఆర్డబ్ల్యూఎస్ డి ఈ శివయ్య, ఏఈ గుగులోత్ కిషన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్య దశరు, కుమారి హనుమంతరావు, జక్కుల రాములు, పొదిల శ్రీను, రైతు సంఘం అధ్యక్షులు తాళ్లూరు, పాపారావు ధర్మారావు, ఏఐటీయూసీ అధ్యక్షులు వీర్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్, సిపిఐ నాయకులు మూడు గణేష్, భూక్య శీను, మేకల వెంకటేష్, కుమారి ఎర్నం రాజు, సురేష్, కృష్ణ, ఎస్కే రఫీ, జరా నాగేంద్రబాబు, బానోతు అనిల్ ఎట్టి వెంకటేష్ సిపిఐ నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలి

**ప్రతి గ్రామం లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామిణ్ 2025లో జిల్లా ముందంజ లో ఉండాలి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**తొలి సమయం మహబూబాబాద్, జూన్.27**

శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ఐ.డి.ఓ.సి ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థలు, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మ చారీ, సంబంధిత అధికారులతో కలిసి స్వచ్ఛ భారత్ స్వచ్ఛ సర్వేక్షణ్ పై సమీక్ష నిర్వహించారు. ప్రతీ గ్రామంలో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య కార్మికుల పనితీరు బాగుండాలన్నారు ఎక్కుడ కూడా నీరు నిల్వ ఉండకుండా..సరైన పారిశుద్ధ్య నిర్వహణకు ప్రతీ గ్రామానికి ఇంకుడు గుంతలను నిర్మించాలన్నారు ఎస్.ఎస్.జి(జి) పారామీటర్స్ అన్నీ సరిగా ఉండేలని... ప్రతి పౌరుని ద్వారా%SBM (G) SSG-2025 mobile App ద్వారా సిటిజన్ feedback ఇచ్చేలా కృషి చేసి జిల్లా ప్రతిష్టని నిలపాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ కి సంబందించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. .సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేసి నాణ్యమైన వైద్యాన్ని అందించాలన్నారు. వివిధ రకాల పెన్షన్లకు సంబంధించి ఎం.పి.డి.ఓ లు, పంచాయతీ సెక్రెటరీ ల లాగిన్ లలో ఉన్న వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో మండలాల వారీగా గ్రామపంచాయతీ ల్లో అధికారులు మార్క్ అవుట్ ఇచ్చిపనులు ప్రారబించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లాల్లో నిర్మాణం పూర్తి అయిన రెండు పడక గదుల ఇండ్లను నిరుపేదలకు ఇచ్చేందుకు ఎవరైతే ప్రజాపాలన ద్వారా ఇళ్ల స్థలాలు లేవని దరఖాస్తు చేసుకొని యున్నారో అట్టి దరఖా స్తులను పరిశీలించి లబ్దిదారులను గుర్తించాల న్నారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఎం.పి.డి.ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# కాటం బాలచందర్ కుటుంబానికి న్యాయం చేయాలి

**నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్**





**హైదరాబాద్ జూన్ 27**

శుక్రవారం లాలాపేట మేడ్చల్ మల్కాజ్గిరి డిస్ట్రిక్ట్ నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా, ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడారు ఆయన వివరాల ప్రకారం..., కాటం బాలచందర్ జేఎల్ఎం గా ఉద్యోగం చేస్తున్న సమయంలో 2024 సంవత్సరంలో హౌసింగ్ లోన్ 49 లక్షల 83.000 రూపాయలు తీసుకున్నారు ఆ డబ్బులకు ఇన్సూరెన్స్ పూర్తిగా కట్టించుకోవడం జరిగింది, అనారోగ్య పరిస్థితుల కారణంగా కాటం బాలచందర్ మృతి చెందారు కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడం జరిగింది, దానితో బాలచందర్ భార్య కాటం లక్ష్మి నామినీ గా లోన్ లో ఇన్సూరెన్స్ లో ఉండటంతో వారి డెత్ సర్టిఫికెట్ లీగల్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది, వెంటనే హెచ్డిఎఫ్సి ఇన్సూరెన్స్ కంపెనీ స్పందించి న్యాయం చేయాలని ఆ కుటుంబం ప్రాధేయ పడుతోంది అన్నారు జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆ కుటుంబాన్ని ఆదుకొని సమస్య పరిష్కరించాలని సంస్థ అధ్యక్షులు మంగళపల్లి హుసేన్ కోరారు, వారు ప్రస్తుతం పంజాబ్ నేషనల్ బ్యాంకులో లోన్ తీసుకున్నప్పటికీ లోన్ కట్టే పరిస్థితిలో వాళ్లు లేకపోవడం వారి కుటుంబ పరిస్థితి మరింత దారుణంగా తయారయింది అని కూడా వివరాలు చెప్పారు, స్పందించిన బ్యాంక్ కొంత గడువు కావాలని కోరారు అన్నరు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కంది కొండ గిరిజారని, కమిటీ సభ్యులు పులికోట శ్రావణ్, యాకయ్య, సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు, పోలే పాక వెంకన్న, మల్లెపాక రంజిత్ కుమార్, రంగారెడ్డి జిల్లా నాగదేవి,హైదరాబాద్ కమిటీ సభ్యులు మహమ్మద్ అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు,

## మహబూబాబాద్ జిల్లా గంజాయి పట్టివేత

**నలుగురు యువకులు రిమాండ్ కు తరలింపు**

**ఎస్సై పిల్లల రాజు**



**దంతాలపల్లి టౌన్, తొలిస మయం జూన్ 27** : దంతాలపల్లి మండల కేంద్రంలోని పెద్దముప్పారం ఎక్స్ రోడ్డు వద్ద శుక్రవారం స్థానిక ఎస్సై పిల్లల రాజు సిబ్బందితో కలిసి వాహన తనిఖీ చేస్తుండగా 1 కేజీ 200 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఎస్కే ఫరూక్ (18)వెల్లికట్టే గ్రామం తొర్రూరు మండలం, కుక్కల సాయికుమార్ (20) మొరిపిరాల గ్రామం రాయపర్తి మండలం, తాటికాయల సాయికుమార్ (18)మైలారం గ్రామం రాయపర్తి మండలం,ఎస్కె నాజీర్ (20) అంబేద్కర్ నగర్ సూర్యపేట జిల్లా కు చెందిన నలుగురు రెండు ద్విచక్ర వాహనాలపై గంజాయిని తెస్తూ పట్టుబడ్డారని,నలుగురు యువకులను, గంజాయిని,రెండు ద్విచక్ర వాహనాలు,నాలుగు సెల్ఫోన్లను స్వాధీనపరచుకోగా, నిందితులను తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గణేష్ అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## నా అభిప్రాయం తెలపకుండా వార్తలు రాయకండి - సీఐ సత్యనారాయణ

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 27**



పాత్రికేయ మిత్రులకు నమస్కారం..భార్యభర్తల పంచాయితీలో నిన్న జరిగిన సంఘటనలో ఉన్నతాధికారులు నన్ను సస్పెండ్ చేయడం జరిగింది. జరిగిన సంఘటనపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు. నా సస్పెన్షన్ విషయంలో నేను ఎవరి వద్ద, పాత్రికేయుల వద్ద కూడా నా అభిప్రాయాన్ని తెలపలేదు. కాని పత్రికా మిత్రులు వారికి సొంతంగా అనిపించింది ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ఆపాదించుకుం టున్నారు. దయచేసి నన్ను కాని, మా ఉన్నతాధికారులను ఉద్దేశించి ఎలాంటి వార్తలు రాయవద్దని మనవి చేస్తున్నాను. ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు నేను ఉంటాను. కాని నా అభిప్రాయం లేకుండా, నా అనుమతి లేకుండా ఎలాంటి వార్తలు రాయవద్దని మనవి చేస్తున్నాను.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గురుపాల్ రెడ్డి తల్లి దశదినకర్మకు హాజరైన మండల పార్టీ నాయకులు

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 27**



దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కసిరెడ్డి గురుపాల్ రెడ్డి తల్లి దశదిన కర్మ కార్యక్రమానికి దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైనారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు అర్పించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూటి బాలాజీ నెమ్మదిగా కన్నా యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లిలో గంజాయి పట్టివేత

**నలుగురు యువకులు రిమాండ్ కు తరలింపు**

**ఎస్సై పిల్లల రాజు**



**తొలి సమయం దంతాలపల్లి జూన్ 27**

దంతాలపల్లి మండల కేంద్రంలోని పెద్దముప్పారం ఎక్స్ రోడ్డు వద్ద శుక్రవారం స్థానిక ఎస్సై పిల్లల రాజు సిబ్బందితో కలిసి వాహన తనిఖీ చేస్తుండగా 1 కేజీ 200 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఎస్కే ఫరూక్ (18)వెల్లికట్టే గ్రామం తొర్రూరు మండలం, కుక్కల సాయికుమార్ (20) మొరిపిరాల గ్రామం రాయపర్తి మండలం, తాటికాయల సాయికుమార్ (18)మైలారం గ్రామం రాయపర్తి మండలం,ఎస్కె నాజీర్ (20) అంబేద్కర్ నగర్ సూర్యపేట జిల్లా కు చెందిన నలుగురు రెండు ద్విచక్ర వాహనాలపై గంజాయిని తెస్తూ పట్టుబడ్డారని,నలుగురు యువకులను, గంజాయిని,రెండు ద్విచక్ర వాహనాలు,నాలుగు సెల్ఫోన్లను స్వాధీనపరచుకోగా,నిందితులను తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గణేష్ అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్ ఆడెపు మహేందర్ మృతి పట్ల వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య సంతాపం

**తొలి సమయం వరంగల్ జూన్ 27**



సీనియర్ జర్నలిస్ట్ ఆడెపు మహేందర్ గారి మృతి పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాలుగా హన్స్ ఇండియా పత్రిక ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ గా పని చేసిన ఆడెపు మహేందర్ గారి హఠాన్మరణం అత్యంత బాధాకరమని అన్నారు. తనదైన శైలిలో అనేక పరిశోధనాత్మక కథనాలు రాశారని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జూన్ 27**
తొర్రురు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి షాది ముబారక్ పథకాల్లో భాగంగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్ర˘మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనస భ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, మొత్తం 72 మంది లబ్ధిదారులకు ?72,08, 352 విలువైన చెక్కులను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడు తూ.కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాలు ప్రభుత్వం ప్రజలపై చూపుతున్న మనసు పెద్దదనానికి నిదర్శనం. పేద కుటుంబాల్లో పెళ్లిళ్ల ఆర్థిక భారంగా మారకుండా చేయడం కోసం ఈ పథకాలు అమలవుతున్నాయి. ఈ రోజు చెక్కులు అందుకుంటున్న ప్రతి కుటుంబం కొత్త ఆశతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు..ఈ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తూ వారి భవిష్యత్తు బాగుండేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. పథకాల అమలులో పారదర్శకతకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సహాయం చేరేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, పార్టీ శ్రేణులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు..

# కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

## పాలకుర్తి ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి ఆధ్వర్యంలో క్లస్టర్ కమిటీ

**తొలి సమయం తొర్రూరు జూన్ 27**
తొర్రురు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తొర్రురు మండల ఎంపీటీసీ క్లస్టర్ కమిటీ మరియు తొర్రురు పట్టణ వార్డు క్లస్టర్ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. .ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త విధిగా పని చేయాలని పిలుపునిచ్చారు. క్లస్టర్ కమిటీలు పార్టీకి మూలస్థంభాలుగా నిలవాలని ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు..ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో పార్టీ పటిష్ఠతను పెంచేలా, యువత మరియు మహిళా శ్రేణులను సమర్థవంతంగా సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు. సమీక్ష, పర్యవేక్షణ, సమన్వయం వంటి అంశాల్లో క్లస్టర్ కమిటీలు ప్రధాన భూమిక పోషించాలన్నారు..సమావేశంలో తొర్రురు మండలంలోని ఎంపీటీసీ క్లస్టర్ కోఆర్డినేటర్, గ్రామ కోఆర్డినేటర్, పట్టణ వార్డు స్థాయి కోఆర్డినేటర్, పట్టణ నేతలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గ్రామాల వారిగా,



వార్డుల వారిగా జరుగుతున్న కార్యకలాపాలు, సమస్యలు, ప్రజల్లో పార్టీ పట్ల ఉన్న స్పందన తదితర అంశాలపై చర్చించబడింది..ఈ సమావేశం ద్వారా పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం, నూతన దిశా నిర్దేశం ఏర్పడిందని పాల్గొన్న నేతలు తెలిపారు..

# .ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య విద్య కళాశాలల్లో

# వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వానికి నివేదిక

**రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

**- కాకతీయ మెడికల్ కళాశాల, పిఎంఎస్ఎస్ వై, జిఎంహెచ్, ప్రభుత్వ ఛాతి, క్షయ, ఎంజీఎం, సీకేఎం ఆసుపత్రులను**

**క్షేత్ర స్థాయిలో పరిశీలించిన డాక్టర్ సంగీత సత్యనారాయణ**



**తొలి సమయం వరంగల్ జూన్ 27**
ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌక ర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పిం చనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేఎంసి,నర్సంపేట, జనగామ వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ ఛైర్పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో వరంగల్ ,హనుమకొండ జిల్లాల కలెక్టర్లుడాక్టర్ సత్య శారద స్నేహ శబరీష్, లతో కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, హనుమకొండ వరంగల్ జిల్లాల్లోని అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటె ఒడెంట్లతో ప్రభుత్వ ఆసుపత్రులలో వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా కాకతీయ మెడికల్ కళాశాలలో బోధన, బోధనేతర, ల్యాబ్, సిబ్బంది, కావాల్సిన వసతులపై సమీక్షించారు. కేఎంసిలోనిహేమటాలజి విభాగాన్ని, వైద్య విద్యార్థునుల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి వాటిని గురించిన వివరాలను ప్రిన్సిపల్ రామ్ కుమార్ రెడ్డిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేఎంసి లో ఉన్న ప్రధానమంత్రి స్వస్థ్య సురక్ష యోజన (పిఎంఎస్ఎస్ వై ) ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లాల కలెక్టర్లు, వైద్యాధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడున్న వనరులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, లేబర్ రూమ్, నియోనాటల్ వార్డ్ ల ను కమిషనర్ సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ప్రసూతి సేవలను గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనా రాయణ అడిగి తెలుసుకు న్నారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ సమీపంలోని ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆస్పత్రిని కమిషనర్ సందర్శించి అక్కడికి వస్తున్న పేషంట్స్, అందిస్తున్న ఓపి సేవలను గురించి ఏ విధంగా మెడికల్ వ్యర్థాలను ఎక్కడికి తరలిసున్నారు,ఎలా తరలిస్తున్నారనే వివరాలను సంబంధిత వైద్యాధికారులను కమిషనర్ అడిగి తెలుసు కున్నారు. వరంగల్ ఎంజీఎంతో పాటు సికేఎం ఆస్పత్రులను సందర్శించి వాటి వివరాలను, సమకూర్చాల్సిన సౌకర్యాలను గురించి వైద్యాధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సమీక్ష సమావేశంలో వివిధ విభాగాల్లో వనరుల కొరత, యూజీ మెడికల్ ఎడ్యుకేషన్ ఎన్ఎంసి నిబంధన ప్రకారం ఉండాల్సిన, సమకూర్చాల్సిన సౌకర్యాల గురించి కూలంకషంగా చర్చించారు. కాకతీయ మెడికల్ కళాశాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు, సౌకర్యాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు.వరంగల్ ఎంజీఎం, ఆస్పత్రిని ఓపి విభాగాలను సందర్శించి ప్రతిరోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుంటారని, ఓపి నమోదు కోసం ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారని కమిషనర్ పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. ఎంజీఎం ఆసుపత్రిలోని ఈ ఔషధీ కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. అదేవిధంగా ఎంజీఎం ఆసుపత్రిలో ఓపి సేవల విభాగంలో అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంజీఎం ఆస్పత్రుల్లోని నియోనాటల్ వార్డులను, వంట గదిని సందర్శించి అక్కడున్న సౌకర్యాలు, కావలసిన పరికరాలు, డాక్టర్లు, నర్సుల వివరాలు కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసు కున్నారు. సికేఎం ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, లేబర్ రూమ్, నియోనాటల్ వార్డ్ ల ను కమిషనర్ సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ప్రసూతి సేవలను గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, కేఎంసి ఏడి రమేష్, ప్రసాద్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరి, సికేఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సునీత, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందే

**ఎంపీ రవిచంద్ర డిమాండ్**

**కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలి**




**తొలి సమయం వరంగల్ జూన్ 27**
బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కామారెడ్డి బహిరంగ సభలో,ఎన్నికల ప్రచారంలో,మేనిఫెస్టోలో బీసీలకిచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు,విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. ఇందుకోసం బాధ్యతగల ప్రతిపక్షంగా తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, కాంగ్రెస్ పాలకులు,నాయకత్వంతో మరింత వత్తిడి పెంచుతూనే ఉంటుందన్నారు.ఎంపీ వద్దిరాజు శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, సీనియర్ నాయకులు చిరుమళ్ల రాకేష్, ఉపేంద్రాచారి,కోతి కిశోర్ గౌడ్ లతో కలిసి శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్ని రంగాలలో తీరని అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు .జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మంత్రిమండలిలో కేవలం మూడంటే మూడు పదవులు మాత్రమే ఇవ్వడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు.మున్నూరుకాపు,యాదవ, ముస్లిం, లంబాడీ కుర్మ,చాకలి కులాల వారికి మంత్రివర్గంలో చోటివ్వకపోవడం బాధాకరమని ఎంపీ రవిచంద్ర అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన హయాంలో బీసీలకు సముచిత ప్రాధాన్యతనిచ్చి గౌరవించారని చెప్పారు.అసెంబ్లీ స్పీకర్ గా మధుసూదనాచారి, శాసనమండలి ఛైర్మన్ గా స్వామిగౌడ్, మంత్రులుగా ఈటల రాజేందర్,గంగుల కమలాకర్,జోగు రామన్న,తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, పద్మారావు గౌడ్,తనతో పాటు కేశవరావు,డీ.శ్రీనివాస్,బండా ప్రకాష్ ముదిరాజ్ లను రాజ్యసభకు పంపి గౌరవించారని పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగర మేయర్లుగా బొంతు రాంమోహన్, విజయలక్ష్మి తదితరులకు పదవులిచ్చారని ఎంపీ వద్దిరాజు వివరించారు.కేసీఆర్ సుపరిపాలనకు పూర్తి భిన్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని,కులగణన సందర్భంగా కూడా బీసీల జనాభాను తక్కువ చేసి చూపారని గుర్తు చేశారు.తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని, ఇందుకోసం కాంగ్రెస్ పాలకులు కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ సాధించుకునేందుకు ఇదే సరైన సమయమని, ఇందుకు బీసీ కులాల వారందరం మరింత ఐక్యతతో పోరాడుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.బీసీలకు 42% రిజర్వేషన్స్ సాధనకు ప్రధాని నరేంద్రమోడీ వద్దకు వెంటనే అఖిలపక్షాన్ని తీసుకువెళ్లి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టేలా చిత్తశుద్ధితో కృషి చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు 42% రిజర్వేషన్స్ కోసం యుపీఏ పక్షాలతో కూడి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీవ్రతరం చేయాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ నాయకత్వంపై ఉందన్నారు. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు బీసీల పక్షాన బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు.

# బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**భవనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి**

**బాలల రక్షణ సంరక్షణ కోసం కృషి చేయాలి సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి**



**తొలి సమయం వరంగల్ జూన్ 27**
అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ మరియు పలు సచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) శుక్రవారం రోజున అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు,అదనపు కలెక్టర్ తో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులతో కలిసి ఫాతిమానగర్ లోని డివైన్ మెర్సీ, హన్మకొండలోని ప్రభుత్వ బాలసదనం, స్పందన మానసిక దివ్యాంగుల కేంద్రాలను పరిశీలించారు, నిబంధనల మేరకు కనీస ప్రమాణాలు పాటించాలని, ముఖ్యంగా భవనాలకు సంబంధించిన సౌండ్నెస్, ఫిట్నెస్ సర్టిఫికెట్ లను సంబంధిత అధికారులనుండి తీసుకోవాలని, అలా పాటించని సంస్థలకు నోటీస్ లు ఇచ్చి తగిన గడువులోగా పూర్తిచేయుటకు సంబంధిత కమిటీ, అధికారులు చర్యలు తీసుకొని, నివేదికలు సమర్పించాలని అన్నారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్ సర్టిఫికెట్, వాటర్ ప్యూరిఫికేశన్ సర్టిఫికెట్ తీసుకోవాలని సూచించారు, ఈ సందర్భంగా డార్మెటరీ, వాష్ రూమ్స్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు, రికార్డులను, పిల్లలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.లైసెన్స్ కలిగి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొనే సంస్థలు తప్పకుండా కనీస ప్రమాణాలు పాటించాలని లేనిచో నిబంధనల మేరకు చర్యలుంటాయని అన్నారు.కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, సభ్యుడు సందసాని రాజేంద్ర ప్రసాద్, ఇన్చార్జి డిసిపిఓ ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్య కార్మికుల ముందస్తు అరెస్ట్



**తొలిసమయం, దంతాల పెల్లి జూన్ 27:**
తెలంగాణ గ్రామ పంచాయతీ పరిశుద్ధ కార్మిక సిబ్బందికి, గత మూడు నెలల నుండి జీతాలు, తమ సమస్యలను పరిష్కరించాలని జూన్ శుక్రవారం 27 హైదరాబాదులోని కమిషనర్ కార్యాలయ%శీ% ముందు ధర్నా చేయుటకు పిలుపు ఇవ్వడం విదితమే, దంతాల పెల్లి పారిశుద్ధ్య కార్మికులను ధర్నాకు వెళ్లకుండా గ్రామపంచాయతీ యూనియన్ దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి కారెం సురేష్తో పాటు మరి కొంతమంది కార్మికులను ముందస్తుగా దంతాలపల్లి పోలీసులు అరెస్టు చేసి కస్టడీ లోకి తీసుకున్న సంఘటన చోటుచేసుకున్నది

## మావోల నుంచి బెదిరింపులు

### బీజేపీ ఎంపీ రఘునందన్‌రావుకు భద్రత పెంపు

**తొలి సమయం వరంగల్ జూన్ 27**



అయితే ఇటీవల మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలోని ఒక ప్రైవేటు పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఎంపీ రఘునందన్ రావుకు ఓ గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు కాల్ రావడం తీవ్ర కలకలం రేపింది. ఫోన్ చేసిన వ్యక్తి తాను మధ్య ప్రదేశ్‌కు చెందిన పీపుల్స్ వార్ మావోయిస్టునంటూ ..సోమవారం సాయంత్రంలోగా ఆయన్ను హతమారుస్తానని హెచ్చరించినట్టు వార్తలు వచ్చాయి. అయితే అగంతకుడు ఫోన్ చేసిన సమయంలో ఫోన్ మాట్లాడిన రఘునందన్‌రావు పీఏ.. ఈ బెదిరింపులపై రాష్ట్ర డీజీపీ ఫిర్యాదు చేశారు.ఎంపీ రఘునందన్ రావు ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న తెలంగాణ పోలీస్ శాఖ, ఆయనకు వచ్చిన బెదిరింపు కాల్స్‌పై విచారణకు ఆదేశించింది. దీనిపై విచారణ జరిపిన తెలంగాణ పోలీస్ శాఖ రఘునందన్‌రావుకు అదనపు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని నిర్ణయించింది. ఈ మేరకు ఇక నుంచి రఘునందన్‌రావు పర్యటనల సమయంలో సాయుధ పోలీసులతో కూడిన ఎస్కార్ట్ ( %ఖితీఎవఎ టశీతీఎవం వంఎశీతీ%) ను ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఈ మేరకు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ముగ్గురు ఎస్పీలకు ఆదేశాలు జారీ చేస

## షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన సదస్సు

### వరంగల్ కమీషనరేట్ సి పి ఆదేశాల మేరకు షీ టీమ్స్ మహిళా సుజాత

**తొలి సమయం వరంగల్ జూన్ 27**




పట్టణం లోని ST Peterµs ఫార్మసీ కాలేజీ, హనుమకొండ లో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపైన, షీ టీమ్స్, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది షీ టీమ్స్ మహిళ %జ×% సుజాత మాట్లాడుతూ షీ టీమ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, (ATM )ఏటీఎం కార్డ్ వివరాలు, (%ూ%) ఓటిపివివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాల పై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే వరంగల్ షీ టీం ఫోన్ నెంబర్ 8712685142 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను DP లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు.పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం నందు ST Peterµs ఫార్మసీ కళాశాల సిబ్బంది, షీ టీమ్స్ CI కె. సుజాత, ఉపాధ్యాయునిలు, 500 సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారుల భద్రతపై అధికారులు తనిఖీలు నిర్వహించాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత పై సమీక్షా సమావేశం**




**తొలి సమయం వరంగల్ జూన్ 27**
హనుమకొండ: రహదారుల భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆర్ అండ్ బి, పోలీస్, జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రతపై రోడ్లు, భవనాలు, పోలీస్, జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా సంబంధిత శాఖలు రోడ్డు భద్రతకు తీసుకు ంటున్న చర్యల గురించి వివరించారు .అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదా రులు, రాష్ట్ర రహదారుల్లో రద్దీ ప్రాంతాలు, ప్రమాదకర ప్రాంతాలు, క్రిటికల్ జంక్షన్స్ లను గుర్తించి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కటాక్షపూర్ వద్ద నిర్మాణంలో జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు రేడియం తో కూడిన సైన్ బోర్డులు, బ్లింకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ఆ జాబితాను అందజేయాలన్నారు. ప్రమాదాల నివారణకు మూతలు లేని, నిర్మాణ పనులు జరుగుతున్న చోట్ల, మ్యాన్ హోల్స్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.పలువురు అధికారులు సూచించిన అంశాలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవేస్ ఈఈ మనోహర్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణ పై**

**హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, జిల్లా అధికారులతో సమీక్ష**

**తొలి సమయం వరంగల్ జూన్ 27**
హనుమకొండ పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు కావాల్సిన చర్యలు సత్వరంగా అధికారులు తీసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.శుక్రవారం హనువ ుకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, పలు శాఖల జిల్లా అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా డెయిరీ భవన నిర్మాణం, పాల సేకరణ, డెయిరీ ద్వారా పాలు సరఫరా, మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఎమ్మెల్యే, కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ ఏర్పా టుకు సంబంధించిన వివిధ అంశా లపై ఆయా శాఖల అధికా రులు సమన్వయంతో త్వరగా చర్యలు చేపట్టాలన్నారు. మిల్క్ సెంటర్ల ఏర్పాటు, రవాణా, సొసైటీ ఏర్పాటు, మార్కెటింగ్, చెల్లింపులు, తదితర అంశాలపై ప్రణాళిక రూపొం దించా లన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ,




వరంగల్ జిల్లాల డీఆర్డీవోలు మేన శ్రీను, కౌసల్య దేవి, సహకార అధికారులు సంజీవ రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే,మేయర్

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని**


**తొలి సమయం వరంగల్ జూన్ 27**
31 డివిజన్ లో పర్యటించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి 31 వ డివిజన్ హంటర్ రోడ్డులో వాసవి కాలనీ మరియు గాయత్రి కాలనీ లలో రూ.88.73 లక్షలతో నూతన అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు. శంకుస్థాపన చేశారు.తొలుత ఎస్సీ కాలనీలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల చేతుల్లో అభివృద్ధికి నోచుకోని అన్ని ప్రాంతాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు .గతంలో కూడా ఎన్నికల ముందు,ఎన్నికల తరువాత పర్యటించిన క్రమంలో నా దృష్టికి వచ్చిన అంతర్గత రోడ్లు,సైడ్ డ్రైనేజీ,విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికార యంత్రాంగం కలిసికట్టుగా ముందుకు వెళ్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు సకాలంలో పనులను ప్రారంభి ంచుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అట్టడుగు వర్గాలకు అండగా ఉండాలని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని



తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్,డివిజన్ అధ్యక్షుడు సురేందర్,నాయకులు సత్తు రమేష్,కృష్ణ, తాళ్లపల్లి రాజు,బింగి రమేష్ యాదవ్, మామిండ్ల సురేష్ మరియు మునిసిపల్ అధికారులు స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు కు దూరంగా ఉండాలి : ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకురాళ్ళు

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 27**
కొత్తగూడెం గురువారం మాదక ద్రావ్యల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ చాలా చక్కగా




వివరించారని వారికి సిపిఐ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ తరపున కరిష రత్నకుమారి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నేటి సమాజంలో డ్రగ్స్ అనేది విద్యార్థుల, యువతీ, యువకుల భవిష్యత్తును నాశనం చేస్తుందని తెలిపారు. ఈ డ్రగ్స్ వినియోగం వల్ల కుటుంబం తీవ్రంగా నష్టపోవడమే కాకుండా తల్లిదండ్రులు మానసిక శోభను కూడా అనుభవిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ క్రయవిక్రయాలు జరిగితే పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని, అనుకోని పరిస్థితుల వలన డ్రగ్స్ కు బానిస అయితే వారికి కౌన్సిలింగ్ ఇప్పించి, డ్రగ్స్ నివారణ పట్ల కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. నేటి సమాజంలో యువతను డ్రగ్స్ నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉందని, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మీ జీవితం డ్రగ్స్ రహితమైతే ఆనందమైన జీవితం మీ చేతుల్లోనే ఉండిపోతుందని తెలిపారు. గంజాయి కి దూరంగా ఉండాలని మంచి జీవితం పొందాలని తెలిపారు. మన చుట్టూ ఉన్నవారు, సమాజం మానసికంగా, ఆరోగ్యంగా, ఆర్థికంగా బాగుంటేనే సమాజం బాగుంటుందన్నారు. మన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనితో పాటుగా, జిల్లా కలెక్టర్, ఎస్పీ సహకారంతో మన జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడంలో చేస్తున్న కృషిని అభినందించారు. వీరి హయాంలో గంజాయి నివారణ, అరాచకాలు, అవినీతి దోపిడీలు,చాలా వరకు తగ్గాయని, పేదవారికి న్యాయం జరుగుతుందని, తమ వద్దకు వారికి వెంటనే ఇబ్బంది తొలగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకులు కరిష రత్నకుమారి, బులక్ష్మి, నిర్మల, దార్ల లక్ష్మి, బాగ్యలక్ష్మి, మద్దెల విజయలక్ష్మి షమీమ్, శాంతి, లావణ్య, రమాదేవి, కేసర్, బుజ్జమ్మ, సునీత, రమ, లత, వసంత తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# “విద్యావ్యవస్థ గాడి తపడం”

## వలన ఈ అమానవీయ అవాంఛిత పోకడలు..

- సమాజాన్ని గాడిలో పెట్టడం తిరిగి విద్యావ్యవస్థకే సాధ్యం అవుతుంది
- సంకభద్రనారాయణ నమ్మిన ఉపాధ్యాయ వృత్తి,
 సంఘం కోసం అంకితబావం, సేవా దృక్పథం కలిగిన ఉపాధ్యాయులు
- నిత్యం పరోపకార గుణానికి ప్రతీక సంకభద్రినారాయణ సార్..
- ఎమ్మెల్సీ పింగిళి, తక్కెళ్లపెల్లి, ప్రభుత్వవిప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్



“విద్యావ్యవస్థ గాడి తప్పడం వలన సమాజంలో అమానవీయ అవాంచిత, వికృత అశ్లీల పోకడలు ఏర్పడ్డాయి, ఫలితంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు చిన్న పెద్ద అనే తేడా లేని ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి,తిరిగి ఈ తిరోగమన వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టే బాధ్యతను ఉపాధ్యాయులు భుజాలపైకి ఎత్తుకోవాలి, విద్యావ్యవస్థలో మౌలికమైన మార్పులకు ఉపాధ్యాయులే అంకితభావంతో పనిచేసి, మార్పుకు నాంది పలకాలి” అని ఎమ్మెల్సీ లు పింగిలి, తక్కెళ్ళపెల్లి, ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ లు అన్నారు ..”

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి జూన్ 27:** జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, సంక బద్రి నారాయణ ఉద్యోగ విరమణ దినోత్సవం, పి ఆర్ టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది.. ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన ఎమ్మెల్సీ పింగిలి, తక్కెళ్ళపల్లి, ప్రభుత్వ విప్పు రామచంద్ర నాయక్, శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ ముఖ్య అతిదులుగా హాజరు అయ్యారు, మొదట సర్వే పెల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు, ముఖ్య అతిధులుగా వారందరూ ఒకే అభిప్రాయం గా విద్యావ్యవస్త ప్రాముఖ్యత, ఉపాధ్యాయ వృత్తి గొప్ప తనాన్ని వ్యక్తం చేస్తూ మాట్లాడారు.. విద్యావ్యవస్థ గాడి తప్పడం వలన సమాజంలో అమానవీయ అవాంచిత, వికృత అశ్లీల పోకడలు ఏర్పడ్డాయి, ఫలితంగా తల్లిదండ్రులు ఉపాధ్యా యులు, ప్రజా ప్రతినిధులు చిన్న, పెద్ద అనే తేడా లేని ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి,తిరిగి ఈ తిరోగమన వ్యవస్థను గాడిలో పెట్టే బాధ్యతను ఉపాధ్యాయులు భుజాలపైకి ఎత్తుకోవాలి, విద్యావ్యవస్థలో మౌలికమైన మార్పులకు ఉపాధ్యాయులే అంకితభావంతో పనిచేసి, మార్పుకు నాంది పలకాలి” అన్నారు ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయ వృత్తిని చాలా పవిత్రమైనదిగా అభివర్ణించారు, మొదట తల్లిదండ్రులు పిదప కనిపించే దేవుళ్ళు ఉపాధ్యాయులు అన్నారు, సమాజంలో ఎవరెవరు ఎంత ఎత్తు ఎదిగిన వారందరిని తీర్చి దిద్దడం లో కీలకము ఉపాధ్యాయుడే అన్నారు, అయితే ఉపాధ్యాయ వృత్తిలో సంకభద్రి నారాయణ సార్ అంకితభావంతో పనిచేసి, తను నమ్మిన ఉపాధ్యాయ సంఘము లో మడమ తిప్పకుండా స్థిరచిత్తం తో పనిచేసి ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు అని కొనియాడారు, బడిని గుడిని, సమాజాన్ని జాగ్రత్తగా గౌరవిస్తూ.. సార్థక జీవనం సాగించారు అన్నారు అందుకు నిదర్శనం గా తన పిల్లలను ఉన్నత స్థానం లో నిలుపడమే నిదర్శనం అన్నారు, ఆయన ఉద్యోగానికి మాత్రమే విరమణ కాని ఆయన జ్ఞానసేవకు, పరోపకారం గుణానికి, సామాజిక సేవలకు కాదు అన్నారు..ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి, కురవి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ జెడ్పి టీసీ అంబటి వీరభద్రం గౌడ్, పి ఆర్ టి యు అసోసియేట్ అధ్యక్షులు కుడితి ఉపేందర్ రెడ్డి టీఎన్జీవో అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, ఉమా, గీతా, యాకయ్య, వై వెంకట్ రెడ్డి, మహేందర్, జిల్లా సాహితీవేత్తలు సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మద్దెర్ల రమేష్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న,తదితర ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు



# లా విద్యార్థినిపై గ్యాంగ్ రేప్

## కోల్‌కతాలో దారుణం

- కాలేజీలోని సెక్యూరిటీ గార్డ్ గదిలోనే కిరాతకం
- ఓ విద్యార్థి ఘాతుకం.. మరో ఇద్దరి సహకారం
- వారిలో ఒకడు పూర్వ విద్యార్థి, తృణమూల్ కాంగ్రెస్ స్టూడెంట్ యూనియన్ నాయకుడు
- బాధితురాలి తలపై హాకీ స్టిక్‌తో కొట్టి దారుణం
- ముగ్గురు నిందితుల అరెస్టు
- పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ దుమారం



**కోల్‌కతా, జూన్ 27 :** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో దారుణం జరిగింది. లా (న్యాయశాస్త్రం) మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని (24) తన కాలేజీలోనే సామూహిక అత్యాచారానికి గురయ్యారు. అదే కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు, మరో పూర్వ విద్యార్థి కలిసి ఆమెపై అఘాయిత్యానికి తెగబడ్డారు. బాధితురాలిని కళాశాల సెక్యూరిటీ గార్డు గదిలోకి ఈడ్చుకెళ్లి వివస్త్రను చేసి.. నిందితుల్లో ఓ యువకుడు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ సమయంలో మిగిలిన ఇద్దరు అతనికి సహకరించారు. ఈ క్రమంలో ఆమె ఊపిరి ఆడటం లేదంటే ఇన్‌హేలర్ ఇచ్చిన నిందితులు.. ఆమె తలపై హాకీ స్టిక్‌తో కొట్టారు. తమ మాట వినకున్నా, జరిగింది ఎవరికైనా చెప్పినా తల్లిదండ్రులను చంపేస్తామని ఆమెను బెదిరించి రాక్షసంగా ప్రవర్తించారు. నిందితుల్లో ఒకరైన పూర్వ విద్యార్థి చేసిన పెళ్లి ప్రతిపాదనను బాధితురాలు నిరాకరించడంతోనే వారు ఈ కిరాతకానికి పాల్పడినట్టు తెలిసింది. కోల్‌కతాలోని కస్బా ప్రాంతంలోని సౌత్ కలకత్తా లా కళాశాలలో బుధవారం రాత్రి ఈ దారుణం జరిగింది. బాధితురాలు గురువారం చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు..మనోజిత్ మిశ్రా(31), జైబ్ అహ్మద్(19), ప్రమిత్ ముఖర్జీ(20) అనే ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితుల్లో మనోజిత్ మిశ్రా.. సౌత్ కలకత్తా కళాశాల పూర్వ విద్యార్థి. ప్రస్తుతం అదే కళాశాల ఉద్యోగైన మనోజిత్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నేతగా కొనసాగుతున్నాడు. జైబ్ అహ్మద్, ప్రమిత్ లా చదువుతున్నారు. బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్న ప్రకారం.. కళాశాల ఆవరణలో గురువారం సాయంత్రం జరిగిన టీఎంసీ విద్యార్థి సంఘం సమావేశం అనంతరం ఏడున్నర గంటలప్పుడు మనోజిత్, జైబ్, ప్రమిత్ ఆమెను అడ్డుకున్నారు. జైబ్‌తో కలిపి ఆమెను ఓ గదిలో పెట్టి గడియ వేశారు. మనోజిత్, ప్రమిత్ బయట ఉండగా.. జైబ్ ఆమెను అత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడు. జైబ్‌ను ప్రతిఘటించిన బాధితురాలు తనను వదిలేయమని, తాను మరొకరితో ప్రేమలో ఉన్నానని వేడుకుంది. ఓ దశలో కన్నీళ్లు పెట్టుకుంటూ జైబ్ కాళ్లు పట్టుకుని బ్రతిమలాడింది. ఈ క్రమంలో తీవ్ర భయాందోళనకు గురైన బాధితురాలు ఊపిరి తీసుకునేందుకు ఇబ్బంది పడుతుండగా.. మనోజిత్, ప్రమిత్‌ను జైబ్ గదిలోకి పిలిచాడు. తనకు ఇన్‌హెల్లర్ కావాలని బాధితురాలు ప్రాధేయపడగా మనోజిత్ తెచ్చి ఇచ్చాడు. దీంతో కాస్త తేరుకున్న బాధితురాలు.. వారి నుంచి తప్పించుకునేందుకు బయటకు పరుగెత్తింది. అయితే, కళాశాల ప్రధాన గేటు వద్ద ఆమెను అడ్డుకున్న నిందితులు.. సెక్యూరిటీ గార్డు గదిలోకి ఈడ్చుకెళ్లారు. సెక్యూరిటీ గార్డును బయటకు పంపేశారు. ఆమెను వివస్త్రను చేసిన జైబ్... మనోజిత్, ప్రమిత్ చూస్తుండగానే అత్యాచారం చేశాడు. సెక్యూరిటీ గార్డు నిస్సహాయంగా గది బయట ఉండిపోయాడు. ఈ క్రమంలో నిందితులు బాధితురాలి తలపై హాకీ స్టిక్‌తో కొట్టారు. ఎవరికైనా చెబితే నీ తల్లిదండ్రులు, బాయ్ ఫ్రెండ్‌ను చంపేస్తామని బెదిరించారు. రాత్రి 10బీ50 గంటలప్పుడు ఆమెను విడిచిపెట్టారు.

**సుమోటోగా స్వీకరించిన ఎన్‌సీడబ్ల్యూ**

లా విద్యార్థినిపై అత్యాచార ఘటనపై జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) తీవ్రంగా స్పందించింది. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించిన ఎన్‌సీడబ్ల్యూ మూడు రోజుల్లోగా తమకు నివేదిక ఇవ్వాలని కోల్‌కతా పోలీసులను శుక్రవారం ఆదేశించింది. మరోపక్క, నిందితుల్లో ఒకరైన మనోజిత్.. టీఎంసీ విద్యార్థి విభాగం నేత కావడంతో రాష్ట్రంలో రాజకీయ దుమారం రేగింది. అధికార టీఎంసీపై బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. ఇక, అత్యాచార ఘటనను టీఎంసీ కూడా ఖండించింది.

# ఎమ్మెల్యేల మీద చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వండి

**కొండా మురళికి పీసీసీ క్రమశిక్షణ కమిటీ పిలుపు**

**నేడు గాంధీభవన్‌లో హాజరుకు ఆదేశం**

**వరంగల్/హైదరాబాద్, జూన్ 27:** సొంత పార్టీ ఎమ్మెల్యేలపై విమర్శలు చేసిన మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వివరణ కోరింది. శనివారం గాంధీభవన్‌లో సమావేశం కానున్న ఎంపీ మల్లు రవి నేతృత్వంలోని క్రమశిక్షణ కమిటీ.. ఉదయం 11 గంటలకు హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా కొండా మురళిని ఆదేశించింది. ఈ నెల 19న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా వరంగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశరెడ్డిలపై కొండా మురళి తీవ్ర పదజాలంతో విమర్శలు చేయడం తెలిసిందే. దీనిపై ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలు ఈ నెల 23న ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తోపాటు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. కాగా, వీరి ఫిర్యాదుపై శుక్రవారం పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్‌తో మల్లు రవి చర్చించినట్లు తెలిసింది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యేల మధ్య విభేదాలు పార్టీకి మంచిదికాదనే అభిప్రాయానికి వారు వచ్చినట్లు సమాచారం.

# డిమాండ్‌కు తగ్గట్టుగా విద్యుదుత్పత్తి ఉండాలి

**అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష**

**ఫ్లోటింగ్ సోలార్ కోసం సమన్వయ కమిటీని ఏర్పాటుచేయాలని సూచన**



**హైదరాబాద్, జూన్ 27:** రాబోయే ఐదు, పదేళ్ల కాలంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు చేసుకొని ముందుకెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రజాభవన్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త పరిశ్రమల రాక, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందన్నారు. 2035నాటికి థర్మల్ విద్యుత్తుకు ఉండే డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని 50 ఏళ్ల కిందట కట్టిన రామగుండం, కేటీపీఎస్ థర్మల్ పవర్ స్టేషన్ల స్థానంలో కొత్తవాటిని నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్తగూడెం, రామగుండంలో కాలం చెల్లిన ప్లాంట్ల స్థానంలో 800మెగావాట్ల చొప్పున నూతన థర్మల్ ప్లాంట్లను నిర్మించే అవకాశం ఉందన్నారు. థర్మల్ ప్లాంట్లన్నీ జెన్‌కో ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేయాలనే యోచనలో ఉన్నామని, ఈ నేపథ్యంలో నూతన డైరెక్టర్లు అందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి, ఆయా వర్గాలకు ఆదాయంతో పాటు సోలార్ విద్యుత్ అందించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. నీటిపై తేలియాడే విద్యుత్ ప్లాంట్ల కోసం నీటిపారుదలశాఖ, జెన్‌కోతో సమన్వయం చేసుకోవడానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

# బీఆర్‌ఎస్ వల్లే ‘బనకచర్ల’ గొడవ

**కమీషన్ల కోసమే గోదావరిపై కాళేశ్వరం నిర్మాణం: మంత్రి ఉత్తమ్**



**పాలకవీడు, జూన్ 27:** బనకచర్ల ప్రాజెక్టు వివాదానికి బీఆర్ఎస్సే కారణమని భారీ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు న్యాయం జరిగేదాకా ఆ ప్రాజెక్టుపై పోరాడతామని తెలిపారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలో రూ.350కోట్లతో చేపడుతున్న జాన్‌పహాడ్ జవహర్, బెట్టెతండా ఎత్తిపోతల పథకాల పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు బదులుగా గోదావరిపై దేవాదుల, సీతారామ, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే బనకచర్ల వివాదం ఉండేదికాదన్నారు. కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్లు వృథా చేసిందని, అదే డబ్బును గోదావరిపై ఇతర ప్రాజెక్టులకు ఖర్చు చేస్తే రాష్ట్రం సస్యశామలం అయ్యేదని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు రైతుల ప్రయోజనాల కోసం కాదని, బీఆర్ఎస్ నేతల కమీషన్ల కోసమని విమర్శించారు. ఆ ప్రాజెక్టు మీద తెచ్చిన అప్పుకు ఏటా వడ్డీల రూపంలో రూ.16వేల కోట్లు కడుతున్నామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అప్పులను, తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిని 811 టీఎంసీలు కేటాయిస్తే.. అందులో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని అప్పటి నీటి పారుదల మంత్రి హరీశ్ లిఖితపూర్వకంగా కేంద్రానికి తెలియజేశారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి నీటి వాటాలో తెలంగాణకు న్యాయం జరిగేదాకా పోరాడతామని అన్నారు.